## శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం..

- శోభాయాత్రను ప్రారంభించిన స్వామి జీ



4


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

గురువారం 16 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు అందాలి





- **4 క్రొత్త పథకాల అమలుపై కలెక్టర్ సమీక్ష**

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ధి పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. జిల్లాలో మొత్తం 589 గ్రామాలు ఉండగా, 380 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. గ్రామాల వారిగా పాస్ బుక్ లను విభజించాలన్నారు. ఆర్ఐ, ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ మిగతా 2లో..

## ఐఏఎస్ @ కవి...!!



- రాహుల్ నోట 'భద్రాద్రి ప్రశస్తి'
- కవిత రూపంలో జిల్లా ఖ్యాతి వర్ణన
- ఏరు ఉత్సవాల్లో ఆకట్టుకున్న ఐఏఎస్ కవితా సంకలనం

5



## కెరటం క్యాలెండర్‌ని ఆవిష్కరించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

5

- క్షణాల్లో సమాచారాన్ని ప్రజల ముందు ఉంచుతున్న పత్రిక అని కితాబు

## సిపిఐ (ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- పోస్టర్ ఆవిష్కరణ సభలో నున్నా నాగేశ్వరరావు

5



## పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం

- జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతగా నిలుస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు జిల్లా సంక్షేమ కార్యాలయంలో జె. ఎన్. టి. యు.కళాశాలలో భిఫార్మసీ చదువుతున్న నిరుపేద విద్యార్థిని కేసా నవ్య కు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవై వేల రూపాయల చెక్కు, జ్ఞాపిక ట్రస్ట్ ఫౌండర్ మరియు ఛైర్మన్ పరిశపుల్లయ్య తో కలసి సంక్షేమ అధికారి గోపాల్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తమ ఉన్నతవిద్యను మంచి లక్ష్యంతో, క్రమశిక్షణ తో పూర్తిచేసి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా, చేయూతగా నిలవాల ని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం, బొగ్గారపు మధు, గొండేలమురళీకృష్ణ, కేశా సత్యనారాయణ, పగిడిపల్లి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆటలతో ఆత్మధైర్యం పెంచాలి : సిపిఐ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

చిన్నారులకు ఆటల ద్వారా ఆనందాన్ని ఆత్మధైర్యాన్ని పెంపొందించి ప్రోత్సహించాలని నిత్యం పిల్లలు మరియు యువత పెడమార్గాన్ని పట్టే విధంగా ఫోన్లతో పబ్జీ లాంటి ఆన్లైన్ గేమ్స్కి పరిమితం అవ్వుతున్నారని నిత్యం పుస్తకాల బరువులు మోస్తూ స్వతంత్రం లేకుండా చిన్నారులను ఇంట్లో బంధించి ఉంచకూడదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివా రెడ్డి అన్నారు. ఈ రోజు సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో గాలిపటాలు (పతంగుల) పంపిణీ కార్యక్రమం స్థానిక నర్సింహాస్వామి గుట్ట వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులకు పతంగులు పంపిణి చేసి పతంగులు ఎగరావేశారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ చిన్నారులలో మతసామ్రాస్యం, ఐక్యతభావం, తల్లితండ్రులకు మరియు గురువులకు మర్యాద ఇవ్వడం వచ్చే విధంగా తల్లితండ్రుల ప్రవర్తన ఉండాలని చిన్నారులలో విశ్వాసన్ని పెంపొందించాలని సలాం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, జాలా నర్సింహారావు, రమణ, వెంకటేశ్వర్లు, ఉపేందర్, అల్లుడు దుర్గ, శోభ, రాణి, మాధవ్ తదితరులు పాల్గున్నారు..

# అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు అందాలి


(మొదటిపేజీ తరువాయి..)

యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయాలన్నారు. నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల 1లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 20 నుండి గ్రామ సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారులు రీ వెరిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి, భూమిలేక, గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు. క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా ముగింపు దశకు చేరిందన్నారు. సర్వే సమయంలో ఒక గ్రామం/ప్రాంతంలో ఉన్న కాని, లబ్దిదారునికి భూమి ఏ గ్రామం/ప్రాంతంలో ఉంటే, ఆయా గ్రామ/ప్రాంతాల్లో మంజూరులు ఇవ్వాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ. చ. తప్పకుండా పాటించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా తనిఖీలు పకడ్బందీగా చేయాలన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిసిఎస్ఓ చందన్ కుమార్, డీఏఓ పుల్లయ్య, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డీఎల్పిఓ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం ఆధ్వర్యంలో మహిళలకు పోటీలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరం 25వ డివిజన్ సి.పి.ఎం పార్టీ శాఖల ఆధ్వర్యంలో కుమ్మరి బజారులో ఆనంద ఉత్సాహాలతో సంక్రాంతి సంబరాలు జరిగాయి. ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలకు పెద్ద సంఖ్యలో మహిళలు యువతీ యువకులు పాల్గొని సంక్రాంతి సంబరాలను కూచిపూడి నాట్యంతో చిన్నారులు మైథిలి. నిరుపమ లతోప్రారంభించి నారు.పోటీలు అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రసంగిస్తూ సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగని ఢిల్లీలో రైతు నాయకుడు 48 రోజుల నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా వ్యవసాయాన్ని కార్పొరేట్లకు ధారాతత్వం చేయుటకు కొత్త కొత్త చట్టాలను తీసుకొచ్చి రైతులను నడ్డి విరిచే విధంగా పనిచేస్తున్నాయి వీటిని తిప్పి కొట్టడానికి పంజాబ్ రైతాంగానికి మద్దతుగా మనందరం కలిసి ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడానికి ఎన్ని నిర్బంధాలు ఎదురైన వాటిని పరిష్కరించడానికి ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వంజాకుల లక్ష్మీనారాయణ, జబ్బర్, నాగిశెట్టి.యాదగిరి, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ , పుల్లారావు, బేగం కూరపాటి శ్రీనివాస రావు , నాగుల్ మీరా, ఉమ్మినేని రాంబాబు పుట్ట రవి సత్తార్మియా మహిళా సంఘం ఐద్వా వన్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఫరీదా భాగం అజిత శాఖ సభ్యులు నర్సింగ్ కృష్ణారావు బెందారపు రవి శ్రీలత శ్రీను పద్మ ముళ్లపాటి రామారావు కళావతి వెలిశెట్టి ఉష భవాని జడ్జెస్ గా అడ్వకేట్ రామలక్ష్మి చల్ల భాగ్యశ్రీ పాల్గొన్నారు విజేతలకు పెద్ద ఎత్తున బహుమతి ప్రధానం చేశారు.





# పండగ రోజున పూసుకుంటలో తుమ్మల ప్రయాస్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనవడు తుమ్మల ప్రయాస్ పండుగ రోజు పూర్తిగా కొండరెడ్ల గ్రామం అయిన దమ్మపేట మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో పర్యటించారు. తుమ్మల యుగంధర్ తనయుడే తుమ్మల ప్రయాస్. గత సంవత్సరం మార్చిలో ప్రయాస్ పూసుకుంట, కట్కూర్ గ్రామాల్లో పర్యటించి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు పడుతున్న ఇబ్బందులను మనవడు మంత్రి దృష్టికి తీసుకురాగా డిసెంబర్ నెలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి తుమ్మల ఆ గ్రామంలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అట్టి సమస్యలను సంక్రాంతి లోపు పూర్తి చేస్తానని చెప్పి. సంక్రాంతి పండుగ కంటే రెండు రోజుల ముందే 12 వ్యవసాయ బోర్లను ప్రారంభోత్సవం చేసి పామ్ ఆయిల్ మొక్కలను నాటారు.. అంతేకాకుండా రెండు గ్రామాలకు అవసరమైన మూడు బ్రిడ్జ్ లకు శంకుస్థాపన చేశారు. పండుగ సెలవుల నిమిత్తం గండుగులపల్లి కి వచ్చిన ప్రయాస్ మకర సంక్రాంతి రోజున ఆ గ్రామంలో పర్యటించి గిరిజనులతో ఆనందంగా గడిపారు. తమ సమస్యలు విని తాత గారికి చెప్పిన ప్రయాస్ చూడగానే గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తూ తనతో ఆనందంగా గడిపారు.



## సంక్రాంతి వేడుకలలో డిసిసిబి డైరెక్టర్



**కామేపల్లి, కెరటం న్యూస్**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు, ఖమ్మం జిల్లాలోని ప్రియతమ మంత్రుల నాయకత్వంలో ఖమ్మం జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇల్లు, వ్యవసాయ కూలీలకు 6000 రూపాయలు చొప్పున సాయం, కొత్తగా రేషన్ కార్డులు మంజూరి, మరియు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీల పథకం అమలవుతున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నూతన పథకాలతో ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లోబానోత్ నరసింహానాయక్, శీలం పుల్లయ్య ఎల్.హెచ్ పి ఎస్ మండల మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, యువజన నాయకులు బాదావత్ నాగరాజు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, షేక్ రబ్బానీ పాషా, బద్దెల శేఖర్, మేకల లక్ష్మీనారాయణ, గుగులోత్ రవి బాదావత్ రవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జిత్ సింగ్ దల్లేవాల్‌కు మద్దతుగా సామూహిక రైతు దీక్ష

**వైరా టౌన్, కెరటం న్యూస్**


చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ 50 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ కు మద్దతుగా వైరా మండలం గోల్డెన్ పాడ్ లో సామూహిక రైతు దీక్ష నిర్వహించారు.జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే అందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వైరా మండలం గోల్డెన్ పాడ్లో సామూహిక రైతు దీక్ష ప్రారంభించి ప్రసంగించారు. బొంతు రాంబాబు,కిలారు శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగం లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారం చేయాలి అని,రైతులు పండించిన పంటలు కు చట్టబద్దమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబ్ హర్యానా సరిహద్దులో ఖనేరీ లో 50 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలు కాపాడాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలం గా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభం లో ఉన్నారు అని అన్నారు,గత ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్దమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు అన్నారు మరోవైపు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వల్ల, ప్రైవేట్ వ్యవసాయ మార్కెట్లు కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు దివాళా తీసే అవకాశం ఉందని అన్నారు, పంజాబ్ హర్యానా రైతులు ఆందోళన, పోరాటం కేవలం ఆ ప్రాంత రైతులు కోసం కాదు అని, దేశవ్యాప్త రైతులు ప్రయోజనం ఉందని గ్రామ, గ్రామ న జగ్జిత్ సింగ్ దల్లేవాల్ కు మద్దతుగా సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలి అని అన్నారు, పెరుగుతున్న పెట్టుబడులు కి సమాన స్థాయిలో రైతులు పండించిన పంటలు కు గిట్టుబాటు ధరలు పెరగకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చట్టబద్దమైన గిట్టుబాటు ధరలు రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు ఆళ్ళ శ్రీనివాసరావు,వెంపటి రాజా,చంద్ర ప్రసాద్,చంద్ర రామ్, రాజేంద్ర ప్రసాద్,ఆళ్ళ రాంబాబు,వెంపటి వెంకట్రావు, నల్లమోతు రాజా బాబు, అమరనేని సాంబశివరావు,కంచర్ల శ్రీనివాసరావు,బలబంతుల కృష్ణ,చంద్ర నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.




## మకర జ్యోతి దర్శనం...

- పులకించిన భక్తజనం
- జ్యోతి రూపంలో అయ్యప్ప దర్శనం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



నాలుగు దశాబ్దాల క్రితం ఖమ్మం పట్టణం శ్రీనివాసనగరంలో కీ.శే. వంగవీటి టాగూర్ కన్నయ్య ప్రభాకర్ గారి నేతృత్వంలో ప్రతిష్ఠింపబ డిన అయ్యప్ప స్వామి ఆలయం భక్తజనాలకు శాశ్వతంగా ఆదర్శ ప్రాయంగా నిలుస్తోంది. జన్మతః పరాక్రమ సూరుడైన అయ్యప్ప స్వామి ధర్మాచరణకు ప్రతీకగా నిలుస్తూ, భక్తులకు పునీతం ప్రసాదిస్తున్నాడు. "కర్మ సిద్ధాంతం జీవన విధానం" అన్న సిద్ధాంతాన్ని ఆచరించాలనే సందేశం ఇచ్చిన స్వామి, భక్తుల ప్రగాఢ విశ్వాసానికి ప్రతీకగా, ఆయనను దర్శించడంలో పుణ్యఫలం కలుగుతుందని నమ్మకం. భక్తులు మండలం రోజుల దీక్ష తీసుకొని అయ్యప్ప దర్శనం చేసుకుంటారు.

నాటి నుంచి నేటి వరకు కేరళ సాంప్రదాయ పూజావిధానాలతో ఆలయంలో పూజలు నిర్వహించ బడుతున్నాయి. ఆలయ నిర్వహణలో ప్రధాన అర్చకులు శ్రీ పాకతిల్లం నారాయణస్వామి, పాలక మండలి చైర్మన్ శ్రీ చిల్లంచర్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాయపూడి వెంకట రమణ, కోశాధికారి పసుమర్తి రంగా రావు, సభ్యులు కాకరపర్తి రామ్ ప్రతాప్, మేళ్లచెరువు మనోజ్ కుమార్, కటకం రాము, వంగవేటి రఘు, కర్నపాటి నాగేశ్వరరావు కారుమూరి నరేందర్ తదితరులు విశేష కృషి చేస్తున్నారు. పతి ఏడాది వేలాది భక్తులు దీక్ష స్వీకరించి, స్వామి దర్శన భాగ్యాన్ని పొందుతారు. ఈ సంవత్సరం దాదాపు 12,000 మంది దీక్షాపరులకు మాలధారణ, 6,500 మందికి ఇరుముడి సేవలు, 40,000 మంది భక్తులకు అన్నప్రసాదం వంటి సేవలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల అంకితభావంతో, వితరణ శీలుల సహకారంతో, అయ్యప్ప స్వామి జ్యోతి రూపంగా భాసిల్లుతూ, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ నిలుస్తున్నాడనిప్రధాన కార్యదర్శి రాయపూడి వెంకట్ రమణ శ్రీ శాస్తా దేవస్థానం, అయ్యప్ప స్వామి దేవాలయం తరపున వెల్లడించారు.

## జాగృత్ ఫౌండేషన్ చేయూత..

# గౌడ బిడ్డకు ఆర్థిక సాయం

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన గౌడ బిడ్డ, మంద తిరుపతిరావు వెన్నెముకకు గాయమై మంచానికి పరిమిత మయ్యాడు. విషయం తెలుసుకున్న జాగృతి ఫౌండేషన్ ఛైర్మన్, జాగృతి హాస్పటల్స్ అధినేత ప్రముఖ వైద్యులు కేసగాని రాజశేఖర్ తిరుపతిరావును పరామర్శించి, మనోధైర్యాన్ని నింపారు. తిరుపతిరావు కుటుంబ సభ్యులకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి చెక్కును అందజేసి, వారి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖర్ మాట్లాడుతూ గీత కార్మికులకు అండగా నిలిచేందుకు జాగృతి ఫౌండేషన్ను స్థాపించనట్లు తెలిపారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జాగృతి ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించిందని తెలిపారు. రానున్న రోజుల్లో జాగృతి ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరగాని వెంకన్న, తోడేటి దుర్గాప్రసాద్, కుక్కల నాగేశ్వరరావు, బెల్లకొండ శరత్, సంపెట వాసు, సిపిఐ నాయకులు బుర్రి నాగేశ్వరరావు, మరీదు నాగేశ్వరరావు, పోతగాని పుల్లారావు, ఉపేందర్, మందా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.







## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డిల్లు దగ్ధం

- పండుగ రోజు రైతు ఇంట విషాదం
- కాలి బూడిదైన 50 క్వింటాల పత్తి 15 క్వింటాళ్ల ధాన్యం





**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఓ ఆదివాసి గిరిజన రైతుకు చెందిన గడ్డిల్లు దగ్ధమైన సంఘటన దుమ్ముగూడెం మండల పరిధి డి కొత్తగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ అగ్ని ప్రమాదనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే మండల పరిధి నడికుడి గ్రామపంచాయతీ డి కొత్తగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన రైతు కారం చెంచయ్య తమ కుటుంబ సభ్యులతో బుధవారం ఉదయం పత్తి చేలు పత్తి తీయడానికి వెళ్లారు. ఈ క్రమంలో తన ఇంట్లో వేలాడుతున్న కరెంటు వైర్లు నుండి మంటలు చెలరేగి ఇంటికి అంటుకున్నాయి. గడ్డిల్లు కావడంతో వేగంగా మంటలు ఇంటిని చుట్టుముట్టి మంటలు చెలరేగడంతో చుట్టుపక్క ఇళ్లలో ప్రజలు చూసి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే ఇల్లంతా మంటలు వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ సమయంలో ఇంటి యజమాని కుటుంబ సభ్యులు తమ పత్తి చేలో పత్తి తీస్తూ ఉండగా ఈ విషయాన్ని గ్రామస్తులు అతనికి తెలపడంతో హుటాహుటిన ఇంటికి వచ్చి చూసేసరికి ఇల్లు కాస్త కాలి బూడిదైంది ఈ ప్రమాదంలో తన నాలుగు ఎకరాల పత్తి పొలానికి సంబంధించి గత నెల రోజులుగా తీస్తున్న పత్తి సుమారు 40కింటాలు ఇటీవలే కుప్పనూరుపూడి చేసి ఇంట్లో నిల్వ ఉంచిన 15 క్వింటాల ధాన్యం కాలి బూడిద అయ్యాయి. వీటితోపాటు వంట సామాను దుస్తులు ఇంట్లో ఉంచిన సర్వసం వస్తువులు అన్ని కాలి బూడిద అయ్యాయి. ఇల్లు కాలిన దృశ్యాన్ని ఒక్కసారిగా చూసిన చెంచయ్య తన కుటుంబ సభ్యులు బోరుణ రోధించారు. ఒకటి రెండు రోజుల్లో పత్తి చేలో మిగతా పత్తి కూడా తీసి పత్తి ధాన్యాన్ని అమ్మి షావుకారు వద్ద అప్పు కొడదాం అన్న లోపే ఈ దారుణం జరిగిందని బాధితుడు చెంచయ్య లబోదిబోమన్నాడు. ఈ అగ్ని ప్రమాదంతో ఆ కుటుంబం కట్టు బట్టలతో కనీసం వండుకుని తినడానికి వంట పాత్రలు కూడా లేక కట్టుకోవడానికి దుస్తులు కప్పుకోవడానికి దుప్పట్లు కూడా లేని దుస్థితిలో నిరాశ్రాయులుగా ఉన్నారు.

**పివీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం**

డి కొత్తగూడెంలో కారం చెంచయ్య అనే ఆదివాసి గిరిజన రైతుకు చెందిన గడ్డిలు దగ్ధమై కట్టుబట్టలతో నిరసనలుగా ఉన్న సంగతి తెలుసుకున్న పివీ చారిటబుల్ ట్రస్టు యజమాన్యం అగ్ని ప్రమాద కుటుంబానికి అండగా నిలిచింది. అగ్ని ప్రమాద కుటుంబాన్ని బుధవారం టీవీ చారిటబుల్ ట్రస్ట్ పివీ కృష్ణారావు సహకారంతోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీలు పార్టీ కార్యకర్తలు అగ్ని ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పండించిన ప్రతి పంట ధాన్యం కాలి బూడిదైన హృదయ విధారకర పరిస్థితిని స్వయంగా చూసి చలించిన వారు అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నిస్సాయ స్థితిలో ఉన్న కారంచై కుటుంబాన్ని దాతలు తమకు చేతనైన సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణ అత్తోటి ప్రేమ్ దాట్ల రాజు సుబ్బారావు పేట మాజీ సర్పంచ్ వర్స చిన్నారావు కారం బజారు కొమరం గజేందర్ తదితరులు ఉన్నారు.

# శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం..

- శోభాయాత్రను ప్రారంభించిన స్వామి జీ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**





శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారి దివ్య మంగళాశాసనములతో శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయరుస్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో బుధవారం కమాన్ బజారు పుల్లఖండం టవర్స్ లో సామూహిక శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది . అంతకుముందు ఆరాధన, తీర్థ గోష్టి అనంతరం శ్రీకృష్ణ గోశాల పర్యవేక్షణ తర్వాత జడ్పీ సెంటర్ పొలాస్ నుండి ముత్యాలమ్మ గుడి సెంటర్ మీదుగా శోభాయాత్రను నిర్వహించారు. శ్రీ విల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే ఆళ్వారుకు తులసి వనంలో పసి పాపగా దొరికిన గోదాదేవి సాక్షాత్తు ఆ భూదేవి అవతారమని, చిన్న వయసు నుంచే శ్రీకృష్ణుని గోదాదేవి తన భర్తగా భావిస్తూ, అయన కోసం అల్లిన పూలమాలలను ముందుగా తాను ధరించేది . ఇది చూసి కలవరపడిన విష్ణుచిత్తుడు గోదా దేవిని కోపిస్తే స్వయంగా శ్రీరంగనాయకుడే విష్ణు చిత్తునికి స్వప్నంలో కనిపించి తనకు ఆ మాలలే తనకు ఇష్టమని చెప్పడం జరిగింది . విష్ణుచిత్తునికి కలలో కనిపించిన రంగనాధుడు "విష్ణుచిత్తుడు గోదా దేవిని తీసుకొని మేళతాళాలతో శ్రీరంగం వస్తే సాక్షాత్తూ పాండ్యమహారాజు ఛత్రధ్వజ



చామరాదులతో, రత్నాదులచే అలంకరించబడిన దంతపు పల్లకిలో స్వాగతిస్తాడని, అక్కడే తాను గోదాదేవిని వివాహం అడుతాడు. విష్ణుచిత్తుడు కలలో రంగనాయకుడు చెప్పినట్లుగా గోదాదేవిని, విల్లిపుత్తూరులోని ప్రజలనూ తీసుకుని శ్రీరంగానికి బయల్దేరాడు. పెళ్లి కూతురిగా అంతరాలయంలో ప్రవేశించిన గోదాదేవి అందరూ చూస్తుండగానే ఆ రంగనాథునిలో ఐక్యమవుతుంది. పెళ్లి కాలేదని బాధపడుతున్న వారు , వివాహంలో ఆటంకాలు ఎదుర్కొంటున్న వారు భక్తిశ్రద్ధలతో శ్రీ గోదా రంగనాథుల కల్యాణం చూస్తే అవివాహితులకు కళ్యాణ ప్రాప్తి కలుగుతుందని , అలాగే భార్య భర్తల మధ్య అపార్థాలు ఉంటే తొలగిపోయి అన్యోన్య దాంపత్యం సిద్ధిస్తుంది సకల శుభాలను పొందుతారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోల శ్రీనివాస్, సభ్యులు భోజట్ల శాంతి శ్రీ, దొడ్డపనేని సాంబశివరావు, రవీంద్ర, మైత్రి, జెట్ల ప్రీతి రాణి, ఉష, లక్ష్మీనారాయణ, కోట్ల మాధవరావు, పుల్లఖండం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహాలు పెంపొందుతాయి

**ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**





క్రీడలతో స్నేహాలు పెంపొందుతాయని ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ అన్నారు. మండలంలోని తెల్దారుపల్లి, కామంచికల్, మద్దులపల్లి గ్రామాలలో డివైఎఫ్ఐ,ఐద్వా కమిటీల ఆధ్వర్యంలో కబడ్డీ,షటిల్,ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మెరుగు సత్యనారాయణ మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు క్రీడాలంటే చులకన భావం ఉన్నదని విమర్శించారు.బిజెపి అధికారం చేపట్టిన గత 11 ఏళ్లలో కేంద్ర క్రీడశాఖ మంత్రి బ్రిజ్ భూషణ్ పటేల్ పై అనేక ఆరోపణలు వచ్చిన ప్రధానమంత్రి స్పందించలేదని విమర్శించారు.రెజ్లింగ్ క్రీడాకారులను లైంగికంగా వేధించడమే కాకుండా,అనేక అవమానాలకు గురి చేశారని, ఆడపిల్లలను క్రీడ,సినీ,రాజకీయ రంగాల్లోకి రాకుండా అడ్డుకునేందుకు మతతత్వ శక్తులు అనేక రకాలుగా ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యహరించి అకాడమీలు నెలకొల్పి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులలోని ప్రతిభను వెలికితీసి,గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు.మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని కళలు, సాంస్కృతిక రంగాల్లో కూడా మహిళలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వాలను కోరారు.ఈ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మడిపల్లి వెంకన్న,దోనోజు లక్ష్మయ్య,పెంట్యాల నాగేశ్వరరావు,డివైఎఫ్ఐ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు జక్కంపూడి కృష్ణ,బోడపట్ల రాజేందర్,షేక్ సైదా,యర్రా నాగరాజు,అవిరేణి బాబీ,మల్లెబోయిన సందేశ్, రాజశేఖర్,సూర్య ప్రకాష్,ఆంధ్ర బ్యాంక్ సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి,ఐద్వా నాయకురాలు తమ్మినేని కమలమ్మ,పెండ్యాల సుమతీ, వీరమ్మ, టేకుమట్ల సీతమ్మ, సావిత్రి, స్వర్ణ,లక్ష్మి, ఉష,రాజేశ్వరి,ఉమ,వాణి,సీపీఎం నాయకులు అనంతనేని వీరయ్య,చెరుకూరి రామకృష్ణ,వెంకట నరసయ్య,హనుమంతు శేషగిరి, యం.ఉదయ్, టీ.గంగాధర్,నాగయ్య,బాబు,నగేష్,పట్టాభి,శ్రీను,ఎ–పయ్య,పలు పార్టీల నాయకులు బొప్పి ప్రభాకర్, గాంధీ,మోహన్ రావు పులి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లులు అద్దిన ఐఏఎస్ సతీమణి



**భద్రాచలం, కెరటం న్యూస్**

సంక్రాంతి పండుగ సందర్భంగా ఐటీడీఏ క్యాంప్ ఆఫీస్ లో ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ సతీమణి మనీషా వేసిన రంగవల్లులు తెలుగింటి సాంప్రదాయ ప్రకారం ఎంతో అందంగా చూపరులకు ఆకట్టుకునే విధంగా వేయడం జరిగింది.



# సిపిఐ (ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- పోస్టర్ ఆవిష్కరణ సభలో నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సిపిఐ (ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతాయని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ రోజు పార్టీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్‌లో ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకారత్, బివి.రాఘవులు హాజరవుతారని వెల్లడిరచారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు మేలు జరిగేలా పథకాలను అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏడో గ్యారంటీ అయిన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ కాంగ్రెస్ ఏడాది పాలనలో కానరావడం లేదని ఎద్దేవా చేశారు. గత సర్కార్ బాటలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పయనిస్తోందని విమర్శించారు. ఈనెల 25 నుంచి సంగారెడ్డిలో జరగనున్న పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడిరచారు. బీజేపీ మతతత్వానికి వ్యతిరేకంగా కలిసొచ్చే శక్తులు, పార్టీలతో ఐక్య పోరాటాలకు శ్రీకారం చుడుతామని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రెండు పార్టీలు మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కలిసి రావాలని కోరారు. సీపీఐ (ఎం) రాష్ట్ర నాలుగో మహాసభ నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే విధంగా ఉంటాయని ఆయన అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన ప్రజా ఉద్యమాలు, సాధించిన విజయాలపై మహాస భలలో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మహాసభ మొదటి రోజైన 25న సంగారెడ్డిలోని ఇన్‌స్పెక్షన్ బంగ్లా నుంచి చౌరస్తా వరకు భారీ ప్రజా ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ప్రజానీకంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, సానుభూతి పరులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై మహాసభల ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్, మాదినేని రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, బండారు రమేష్, మెరుగు రమణ, జిల్లా నాయకులు ప్రకాష్, కుటుంబరావు, 1 టౌన్ నాగుల్ మీరా, గాలి అంజయ్య, జక్కంపూడి, నామా లక్ష్మి నారాయణ, ముదాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుపడిన నిస్వార్థజీవి మాజీ సోసైటీ చ్కైర్మన్‌కు సీపీఐ(ఎం) నివాళులు

**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**



ఉసిరికాయలపల్లి ప్రాంతంలో జమిందార్లుకు ఎదురునిలిచిన నేత వాంకుడోత్ సామ్యానాయక్ అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. కారేపల్లి మండలం సామ్యాతండాకు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాణిక్యారం సోసైటీ మాజీ చ్కైర్మన్ చెందిన వాంకుడోత్ సామ్యానాయక్ మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని మంగళవారం సందర్శించిన సీపీఐ(ఎం) నేతలు పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర ఆధ్యక్షతన జరిగిన సంతాప సభలో పీ.సోమయ్య, నున్నా నాగేశ్వరరావులు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి ఎన్ని ప్రలోభాలు పెట్టినా తుది వరకు సీపీఐ(ఎం)లో కొనసాగిన ధన్యజీవి సామ్యానాయక్ అని కొనియాడారు. కేవిల్ నర్సింహరావు, ఏలూరి లక్ష్మినారాయణ శిష్యరికంలో ముక్కుసూటిగా ప్రజాసమస్యలపై పోరాడిని నేత అని అన్నారు. మాణిక్యారం సోసైటీ చ్కైర్మన్‌గా 1995, 2000వ సంవత్సరాలలో రెండుసార్లు, 2000 సంవత్సరంలో జిల్లా డ్కైరక్టర్‌గా సీపీఐ(ఎం) తరుపున ఎన్నికై నీతి నిజాయితీతో రైతులకు రుణాలు అందించి సేవ చేశారన్నారు. జనం కోసం పని చేసిన నాయకుడు కాబట్టే ఆయన జీవించి ఉండగానే అయన ఉన్న ఊరు సామ్యాతండాగా మారిందన్నారు. వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లడుతూ వృద్దాప్యంలోను పార్టీ అభివృద్ధి, గెలుపుకు పనిచేశారని అసెంబ్లీ ఎన్నికలలో తన గెలుపుకు భార్యభర్తలు ఉత్సహంగా ప్రచారం చేశారని గుర్తుచేశారు. పేదల కోసం నిస్వార్ధంగా పని చేశారని, వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, మండల నాయకులు వజ్జా రామారావు, బానోత్ బన్సీలాల్, దాసరి మల్లయ్య, బాదావత్ శ్రీను, వాంకుడోత్ బాబా, సోసైట ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, మాజీ జడ్పీటీసీలు వాంకుడోత్ జగన్, బానోత్ దేవ్లానాయక్, ఆత్మ కమిటీ మాజీ చ్కైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సోసైటీ డ్కైరక్టర్ బానోత్ హీరాలాల్, మాజీ డ్కైరక్టర్లు వాంకుడోతు భద్యానాయక్, నాగండ్ల జానకిరామారావు, కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ గాంధీ, ఆలోత్ నందరాజ్, వీర్యానాయక్, మాస్ లైన్ జిల్లా నాయకులు గుగులోత్ తేజ్యానాయక్, దారావత్ సక్రు తదితరులు పాల్గొన్నారు.

# కెరటం క్యాలెండర్‌ని ఆవిష్కరించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

- క్షణాల్లో సమాచారాన్ని ప్రజల ముందు ఉంచుతున్న పత్రిక అని కితా బు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

కెరటం డిజిటల్ న్యూస్ & ఛానల్ 2025 క్యాలెండర్ ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా కెరటం పత్రిక, ఛానల్ కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో క్షణాల్లో సమాచారాన్ని వార్తలు రూపంలో ప్రజలకు అందించడంలో కెరటం డిజిటల్ పత్రిక ఛానల్ ముందుంటుందని అన్నారు. సముద్రపు కెరటం వలే ఎగసి పడుతున్న కెరటం దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ పాఠకులకు ప్రజలకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారం చూపడంలో విద్యార్థులను రైతులను క్రీడాకారులను నిరుద్యోగులను ఇలా అన్ని రంగాల ప్రజలను ప్రోత్సహించడంలో పత్రిక ముందుండాలని ఆకాంక్షించారు. తాను డాక్టర్ గా వృత్తిలో కొనసాగిన కాలంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు తాను అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు పాఠకుల ప్రజల ముగించడంలో కెరటం ముందుంటుందని కొని ఆడారు ఈ కార్యక్రమంలో కెరటం భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ సిహెచ్ మిత్ర, నాయకులు కనితి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఐఏఎస్ @ కవి...!!

- రాహుల్ నోట 'భద్రాద్రి ప్రశస్తి'
- కవిత రూపంలో జిల్లా ఖ్యాతి వర్ణన
- ఏరు ఉత్సవాల్లో ఆకట్టుకున్న ఐఏఎస్ కవితా సంకలనం



**దుమ్ముగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

అపర విజ్ఞానవంతులే ఐఏఎస్‌లు అవుతారన్నది అక్షర సత్యం. ఈ ఐఏఎస్ ఉన్నత ఆఫీసరే కాదు...స్వయంగా కవిగా కూడా మారారు.తెలుగులో ఎంచక్కా కవితలు సంధిస్తూ వీక్షితు లను ఆకట్టుకుంటున్నారు. ఆయనే భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ యువ ఐఏఎస్ ఆఫీసర్ పి.ఓ బి.రాహుల్. భద్రాచలం ఐటీడీఏ పిఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఓవైపు గిరిజన ప్రగతికి పెద్దపీట వేస్తూ, మరోవైపు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడు తూ తనదైన శైలిలో ప్రత్యేక మార్క్ చూపిస్తున్నారు ఈ ఐఏఎస్ ఆఫీసర్. గిరి బిడ్డల తెలుగు ప్రజ్ఞకు పదును పెడుతుండటంతో పాటు, గిరిజన ఆచార సంప్రదాయా లు ఉట్టిపడేలా గిరిజన మ్యూజియమును అంద చందంగా తీర్చి దిద్దటంలో కీలక భూమిక పోషించారు. అంతేకాదు ఇటీవల భద్రాచలంలో జరిగిన ముక్కోటి ఏరు ఉత్సవాల సమయంలో 'భద్రాద్రి ప్రశస్తి' కవిత రూపంలో వివరించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది. ఈ కవితలో జిల్లాకు సంబంధించిన అనేక ముఖ్య మైన వాటి గురించి గొప్పగా పేర్కొనడం జరిగింది. జిల్లాకు వాటితో ఉన్న పెనుబంధం గురించి అద్భుత వర్ణన చేయడం జరిగింది. తన తల్లిదండ్రులు స్వయంగా టీచర్లు కావటం, తన సహచరి కూడా బోధనా వృత్తిలో ఉండటం, స్వయంగా పిఓ రాహుల్‌కు కూడా తెలుగుపై ప్రత్యేక పట్టు ఉండటంగమనార్హం. భద్రాచలం ఐటిడిఏ పిఓగా బాధ్యతలు స్వీకరించిన రాహుల్... అన్ని రంగాల్లో తనదైన శైలిలో ముద్ర వేస్తూ... గిరి ప్రగతికి పాటుపడుతున్నారు...

**ఇటీవల ఐటీడీఏ పీవో రచించిన భద్రాద్రి ప్రశస్థి కవిత..**

**భద్రాద్రి ప్రశస్తి**

నల్ల బంగారం సిరులు పురుడు పోసిన గడ్డలో (సింగరేణి బొగ్గు గనులు) మాగాణపు మాణిక్యాల నిధుల కొనలో (సారవంతమైన పొలాలు) అడవి తల్లి హరిణి కూనల బుడిబుడి అడుగులలో (జింక పిల్లలు) కిన్నెరసాని ఏటి దీపుల ఆహ్లాద పడవ ప్రయాణాలలో
కనకగిరుల ప్రకృతి రమణీయతలు కాంచు కాలినడకల మార్గాలలో
పర్ణశాల యందు పరిడవిల్లు తున్న పారవశ్యపు పవిత్ర కుటీరలలో
అరుదైన అటవీ ఉత్పత్తులు అడుగడుగునా అందేటి అంగళ్ళతో
(ఇప్ప, కరక్కాయ, అడవి తేనె) భారజాల లోహ కాగితపు పరిశ్రమల వెలుగు జిలుగులతో (జెన్కో, ఐ టి సి, నవభారత్)
మట్టి గోడల వెదురు గుంజల తాటాకు తడికల నివాసాలతో
అత్యంత వినయం ఆభరణంగా, అసమాన ధైర్యమే ఆయుదంగా గల మా ఆదివాసీల అడ్డయైన
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదారి ఏటి ఒడ్డున తేప్పోత్సవ ఏరు పండుగకు స్వాగతం,
ఓ సీతారామ,
నీ దశదిన దశావతార సాక్షాత్కారాలు, మా భక్తకోటికి వరమాలికలై
నీ చెంత పుణ్య స్నానాలే, నానా పాపాలకు విముక్తి మార్గములై
నీ సన్నిధిలో నిలవడమే, మా జన్మజన్మల పుణ్యఫలములై
నీ యెడల విశ్వాసమే,కష్టాల కడలిలో మాకు దారి చూపే దిక్సూచియై
విధుల వెంట నీ వేగిరమైన నడక, మా ఇంటి ముంగిట మాకో ధన్యమైన వేడుక
త్రయంబక తనూజ ప్రవాహపు పదనిసలే, సహస్రనామ స్తోత్రములుగా
నీ హంస వాహన విహరింపే, మాకు ముల్లోక ప్రదర్శన భాగ్యంగా
నీ ఉత్తర ద్వార దర్శన మహాభాగ్యమే, మాకు దేవదేవతల ఆశీర్వచనంగా
ఓ దశరథ పుత్ర కోశలేంద్ర జానకి వల్లభ, పురుషోత్తమ, రఘునందన, రాఘవ, రామచంద్ర ప్రభూ,
నీ అంగరంగ వైభవమైన ముక్కోటి అధ్యయనోత్సవ శుభ ఘడియల వేళ, ఈ ఆబాల గోపాలాన్ని అనుగ్రహించవయ్యా !!!